క్లుప్తంగా

నేడు మార్కెట్‌లో మెగా వైద్య శిబిరం

వరంగల్ రూరల్: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ చైర్మన్ తోట పూర్ణచందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. గుండె, ఆర్థోపెడిక్, నెఫ్రాలజీ, ఆప్తాల్మాలజీ, జనరల్ మెడిసిన్‌కు సంబంధించిన వైద్యులు పాల్గొని వైద్య పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 98498 43285 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

జ్యోతికి డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని మైక్రో బయాలజీ విభాగం పరిశోధకురాలు సీహెచ్.జ్యోతికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. బయో కాంక్రీట్ డెవలప్‌మెంట్ ఆఫ్ సెల్ఫ్ హీలింగ్ కాంక్రీట్ యూజింగ్ డిఫరెంట్ ఎక్స్‌ట్రీమోఫాలిక్ బాక్టీరియల్ స్ట్రెయిన్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి జ్యోతికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.వెంకటయ్య పర్యవేక్షణలో జ్యోతి తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు కనిష్క విద్యార్థిని

హసన్‌పర్తి: అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు భీమారంలోని కనిష్క మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని సీహెచ్.దివ్య ఎంపికైంది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో దివ్య పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి ఇంటర్నేషనల్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైంది. ఈమేరకు కళాశాలలో గురువారం జరిగిన కార్యక్రమలో దివ్యను కళాశాల కరస్పాండెంట్ గోలి వెంకట్‌రెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్, ప్రిన్సిపాల్ కుమార్ అభినందించారు.

గేమ్స్ షురూ!



వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

సాక్షి స్పందన

హసన్‌పర్తి: పల్లెప్రగతిలో భాగంగా నిర్మించిన క్రీడా మైదానంలో ఆటలు ప్రారంభమయ్యాయి. 'ప్రారంభించారు.. వదిలిపెట్టారు' అనే శీర్షికన 'సాక్షి'లో మంగళవారం కథనం ప్రచురితమైంది. దాంతో సర్పంచ్ జనగాని ధనలక్ష్మి స్పందించి మైదానంలోని పిచ్చిమొక్కలను తొలగించి, ఆటస్థలాన్ని చదును చేయించారు. ఈమేరకు వాలీబాల్‌తో పాటు ఇతర ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు.


'కాట్'లో సత్తా చాటిన విద్యార్థులకు సన్మానం



విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

వరంగల్: జాతీయ స్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్ట్ (కాట్)లో కాశిబుగ్గ శ్రీచైతన్యకు చెందిన 39మంది విద్యార్థులు పలు కేటగిరిల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈమేరకు వారిని పాఠశాలలో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బండారి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ 7వ తరగతి విద్యార్థులు సృజన, నేహ, ఆలిన ఈరమ్, ఐజా నౌరిన్, 6వ తరగతి విద్యార్థులు సంజయ్ బింగి, అమంచ దేవానంద్.. కాట్‌లో ఉత్తమ స్కోర్ సాధించి నగదు పురస్కారాలు అందుకున్నట్లు వివించారు. కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్, డీన్ రంజిత్, సీ బ్యాచ్ ఇన్‌చార్జ్ జనార్దన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బస్తీవాడలో దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న రాజేందర్‌రెడ్డి

కాజీపేట అర్బన్: కాజీపేట మండలం న్యూశాయంపేటలోని సుర్జీత్‌నగర్ బస్తీవాడలోని నిరుపేదలకు దుప్పట్లు, పండ్లను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేతిడి దీపక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, సిరబోయిన సతీష్, బండారి మురళి, కృష్ణ, నర్మెట అశోక్, రమేష్, గంగ్రాతి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్, ఎంపీ



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ బండా ప్రకాశ్



కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమేశ్



చింతల్‌లో డిప్యూటీ మేయర్ రిజ్వానా



అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యం

హన్మకొండ అర్బన్: నగర వ్యాప్తంగా రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వడ్డెపల్లి ప్రణయ్ పార్కులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎంపీ పసునూరి దయాకర్, కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, డీఎంహెచ్‌ఓ సాంబశివరావు, అడిషనల్ డీఎంహెచ్‌ఓ మదన్‌మోహన్‌రావు, నోడల్ ఆఫీసర్ మాలిక, క్యాంప్ మెడికల్ ఆఫీసర్ రూబీన, కంటి వెలుగు ఇన్‌చార్జ్ రవీందర్‌రెడ్డి, డీఈఎం అశోక్‌రెడ్డి, సూపర్‌వైజర్లు మానస, గోవర్ధన్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

రంగశాయిపేటలోని స్వశక్తి భవనంలో..

ఖిలా వరంగల్: రంగశాయిపేటలోని స్వశక్తి భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కార్పొరేటర్ గుండు చందనతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ, కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గోపాల్‌రావు, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్‌రావు, వైద్యులు భార్గవి, వాసవి, డీఈ నరేందర్ పాల్గొన్నారు.

న్యూశాయంపేటలో..

కాజీపేట అర్బన్: కాజీపేట మండలం న్యూశాయంపేటలోని యూపీహెచ్‌సీలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ బండా ప్రకాశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, యూపీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ మౌనిక, రోహిత్‌కుమార్, సూపర్‌వైజర్ భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

కడిపికొండలో..

కాజీపేట మండలం కడిపికొండలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షురాలు లలితాయాదవ్, దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు కంకణాల సంపత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

36వ డివిజన్‌లో..

న్యూశాయంపేట: 36వ డివిజన్ చింతల్ కమ్యూనిటీ హాల్‌లో కంటివెలుగు కార్యక్రమాన్ని నగర డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సయ్యద్ మసూద్, ఎలగొండ యాకయ్య, కోఆర్డినేటర్ సంపత్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ రాజునాయక్, డాక్టర్ మోహన్, దిలీప్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సృజన పాల్గొన్నారు.

19వ డివిజన్‌లో..

కాశిబుగ్గ: వీకర్ సెక్షన్‌కాలనీ స్వశక్తి భవన్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత ప్రారంభించారు. కార్యక్రమంలో ఉమామహేందర్, నాగరాజు, సదానందం, మర్రి చందర్, క్యాతం రంజిత్, పవన్ పాల్గొన్నారు.

1వ డివిజన్ ముచ్చర్లలో..

హసన్‌పర్తి: ఒకటవ డివిజన్ ముచ్చర్లలో కంటి వెలుగు కార్యక్రమాన్ని కార్పొరేటర్ అరుణకుమారి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, దామెర శ్యాం, సూర ప్రమోద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట సోమిడిలో..

కాజీపేట: కాజీపేట మండలం సోమిడి గ్రామంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌లో కంటి వెలుగు పరీక్ష శిబిరాన్ని కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ టి.మధులత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్ పాల్గొన్నారు.

ఇంపీరియల్ కాలనీ, రైల్వే ఆస్పత్రిలో..

కాజీపేట రూరల్: ఇంపీరియల్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో, రైల్వే ఆస్పత్రిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని కార్పొరేటర్ సంకు నర్సింగరావు ప్రారంభించారు. సోమిడి పీహెచ్‌సీ సెంటర్ డాక్టర్ మధులత, బోడగుట్ట పీహెచ్‌సీ సెంటర్ డాక్టర్ జెరూష సృజన, డాక్టర్ రాజశేఖర్, డీసీఓఎస్ ఉషారాణి, అనిత, డీఓఏ రజిత, ప్రోగ్రాం ఇన్‌చార్జ్ మల్లేషం, జ్యోతి, ఏఎన్‌ఎంలు వినోద, రజిని పాల్గొన్నారు.

గంటూరుపల్లిలో..

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం గంటూరుపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ కేతపాక సునీత ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్ది తిరుపతమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు సునీత, సీపీఓ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీసం సురేందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, ఎంపీడీఓ భాస్కర్ పాల్గొన్నారు.

55వ డివిజన్ భీమారంలో..

హసన్‌పర్తి: 55వ డివిజన్ భీమారంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని కార్పొరేటర్ జక్కుల రజిత ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్, రైతుబంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు విక్టర్‌బాబు, ఎర్రగట్టు దేవస్థానం చైర్మన్ చింతల లక్ష్మణ్, బీఆర్‌ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నాయకపు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రాయకంటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ తూర్పుకోటలో..

ఖిలా వరంగల్: కంటి వెలుగు శిబిరాన్ని వరంగల్ తూర్పు కోటలోని పెరక పరపతి సంఘం భవనంలో కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బోగి సురేష్, డాక్టర్ రవీందర్, డాక్టర్ అనూష, ఏఎన్‌ఎం రాణి, ప్రణీత, ధర్మరాజు, పూర్ణ, అన్వేష, రవి ప్రభాకర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



హసన్‌పర్తి: కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



తూర్పుకోటలో శిబిరాన్ని ప్రారంభిస్తున్న సువర్ణ



కాశిబుగ్గ వీకర్ సెక్షన్‌కాలనీ స్వశక్తి భవన్‌లో..



సోమిడిలో కార్పొరేటర్ రవీందర్ యాదవ్



47వ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ నర్సింగరావు



నయీంనగర్: శిబిరాన్ని ప్రారంభిస్తున్న మధు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



అవగాహన కల్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ

కాజీపేట: ఆటోడ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ సూచించారు. పట్టణంలోని ఆటో డ్రైవర్లకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం సాయంత్రం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆటో డ్రైవర్లు నడుచుకోవాలని చెప్పారు. వాహనాలకు సంబంధించిన కాగితాలతో అందుబాటులో ఉంచుకోవాలని, అలాగే, లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్సీ ప్రకాశ్

కాజీపేట అర్బన్: వరంగల్ ఎల్బీనగర్‌కు చెందిన మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారుడు మోహన్‌రావు కుటుంబానికి ఎమ్మెల్సీ బండా ప్రకాశ్ గురువారం ఆర్థిక సాయం అందజేశారు. 31వ డివిజన్‌లోని నందిహిల్స్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో మృతుడి కుమారుడికి ఎమ్మెల్సీ ఆర్థికసాయం అందజేసి, అన్ని విధాలా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాదినేని సుధాకర్, ముదిరాజ్ మహాసభ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన ములుగు కలెక్టర్



సీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్

వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏవీ.రంగనాథ్‌ను సీపీ కార్యాలయంలో ములుగు కలెక్టర్ కృష్ణ ఆదిత్య గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి పూల మొక్క అందజేసి పలు అంశాలపై చర్చించారు.

క్రికెట్ టోర్నమెంట్ అభినందనీయం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఎంఈ

కాజీపేట రూరల్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాజీపేట రైల్వే స్టేడియంలో రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు అభినందనీయమని కాజీపేట రైల్వే డీఎంఈ హనుమనాయక్ అన్నారు. రైల్వే స్టేడియంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు గురువారం మూడవ రోజుకు చేరుకోగా, హనుమనాయక్ పాల్గొని టాస్ వేసి టీఆర్‌డీ – డీఎల్‌ఎస్ జట్ల మధ్య పోటీని ప్రారంభించారు. ఈ మేరకు టీఆర్‌డీ జట్టు విజయం సాధించింది. అలాగే, రెండవ మ్యాచ్‌ను కాజీపేట రైల్వే చీఫ్‌క్రూ కంట్రోలర్ ఎ.సాంబశివుడు టాస్ వేసి సీసీసీ జట్టు – ఆపరేటింగ్ జట్టును ప్రారంభించారు. సీసీసీ జట్టు విజయం సాధించింది. డీజిల్‌షెడ్ సీనియర్ డీఎంఈ సందీప్‌కుమార్, రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ జోనల్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్ పాల్గొని పోటీలను తిలకించారు. కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, ట్రెజరర్ జి.రాజేశ్వర్‌రావు, సభ్యులు రఘు, పి.ప్రశాంత్, ఎస్ఆర్.ప్రశాంత్, బి.మాధవరావు, ఇంద అనిల్, రైల్వే జేఏసీ చైర్మన్ కోండ్ర నర్సింగరావు, ట్రెజరర్ చింత తిరుపతి, అంపైర్లు సదానందం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ ఇన్‌స్పెక్టర్‌గా రాజు

వరంగల్ క్రైం: గీసుగొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.రాజును నియమిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో గీసుకొండ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన రాయల వెంకటేశ్వర్లు సస్పెన్షకు గురయ్యాడు. కాగా, ఆయన స్థానంలో ఖమ్మం జిల్లాలో పనిచేసిన ఎస్.రాజుకు పోస్టింగ్ ఇచ్చారు.

డివైడర్‌ను ఢీకొట్టిన మొరం టిప్పర్



టిప్పర్‌ను పరిశీలిస్తున్న ట్రాఫిక్ ఎస్సై డేవిడ్

ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్ రోడ్డు ఇసుక అడ్డా జంక్షన్‌లో గురువారం తెల్లవారుజామున డివైడర్‌ను టిప్పర్ అతివేగంగా ఢీకొట్టడంతో ముందు చక్రాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో డ్రైవర్, క్లీనర్లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సంఘటనా స్థలాన్ని ట్రాఫిక్ ఎస్సై డేవిడ్ సందర్శించి వివరాలు సేకరించారు. రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్న టిప్పర్‌ను భారీ క్రేన్ సాయంతో పక్కకు తొలగించారు. కాగా, చీకటి మాటున మొరం వ్యాపారం జోరుగా సాగుతోంది. ప్రధానంగా నాయుడు పెట్రోల్ బంక్, ఉర్సుగుట్ట, తాళ్ల పద్మావతి కళాశాల సమీపంలో మొరం మట్టిని డంపింగ్ చేస్తున్నారు. అక్కడి నుంచి మొరం మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ వ్యాపారులు అక్రమంగా రూ.లక్షల్లో సంపాదిస్తున్నారు. మైనింగ్, పోలీస్, రెవెన్యూ అధికారుల కళ్లు గప్పి రాత్రికి రాత్రే ఎక్కువ ట్రిప్పులు కొట్టాలనే దురాశతో రహదారులపై డ్రైవర్లు అతివేగంగా వెళ్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు.

అనుమతులు ఇచ్చారు.. కూల్చివేశారు

- న్యాయం చేయాలని బాధితుల ఆందోళన



కూల్చిన ఇంటి వద్ద బాధితులు

హసన్‌పర్తి: భీమారం శివారులో బస్వారెడ్డి టౌన్‌షిప్‌లో ఇళ్ల నిర్మాణం కోసం అనుమతి తీసుకుని, ఇళ్లు కూడా నిర్మించుకున్నామని, అయితే, ఆ స్థలం పార్కుకు చెందినదని అధికారులు కూల్చివేశారని బాధితులు వాపోయారు. భీమారంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు విష్ణువర్ధన్‌రెడ్డి, జలజ, నీరజ, నర్సింహరెడ్డి, మంజుల, కృష్ణకుమారి మాట్లాడారు. బస్వారెడ్డి టౌన్‌షిప్‌లో 2003 -2004లో 406, 407డి, 495, 496, 501 ప్లాట్ల నంబర్లను ఖరీదు చేశామని పేర్కొన్నారు. వెంచర్ నిర్వాహకుడు బస్వారెడ్డి, రాజేందర్‌రెడ్డిలు తమకు రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. ఇంటి నిర్మాణాల కోసం కార్పొరేషన్ నుంచి అన్ని పత్రాలు, పర్మిషన్లు తీసుకుని ఇళ్లు నిర్మించుకుని ప్రతిఏటా పన్నులు కూడా చెల్లిస్తున్నట్లు తెలిపారు. అయితే, తాము నిర్మించిన స్థలం పార్కుకు చెందినదని అధికారులు కూల్చివేశారని బాధితులు కంటతడి పెట్టారు. తమకు న్యాయం చేయాలని వారు కోరారు. అధికారులను పక్కదారి పట్టించి పార్కు స్థలంలో వెంచర్ నిర్వాహకులు అనుమతులు తీసుకున్నారని టీపీఓ వెంకన్న తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్మాణాలను కూల్చివేసినట్లు ఆయన వివరించారు. అలాగ, భీమారం శివారులోని 107, 108, 111, 112, 113, 118, 119, 129, 131, 132, 135 సర్వే నంబర్లులోని సుమారు 52 ఎకరాల మేర భూములను విక్రయించారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఉందంటూ అప్పటి కుడా కమిషనర్ శాలినిమిశ్రా.. డీపీ నంబర్‌ను రద్దు చేశారు.

ఉచిత దంత వైద్య శిబిరం



నయీంనగర్: జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కిషన్‌పురలోని సీడీయూలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని సీడీయూ కులపతి డాక్టర్ సీహెచ్‌వీ.పురుషోత్తంరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుస్మిత పాల్గొని దంత పరీక్షలు చేసి, విద్యార్థులు, అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపకులపతి డాక్టర్ జి.దామోదర్, ప్రొఫెసర్ జి.శంకర్‌లింగం, కో ఆర్డినేటర్లు గోపినాథ్, అరవింద్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



హన్మకొండ కల్చరల్: పబ్లిక్‌గార్డెన్‌లో నూతనంగా ఏర్పడిన పబ్లిక్ గార్డెన్ రెగ్యులర్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు సాయిని రవికుమార్, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, కుడా చైర్మన్ సుందర్‌రాజు మాదవ్, కార్పొరేటర్ పోతుల శ్రీనివాస్, అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు చక్రపాణి, వాకర్స్ ఇంటర్నేషనల్ ఆర్‌సీ కుమారస్వామి, కమిటీ సభ్యులు గోపి, కిషోర్, కుమారస్వామి, ప్రసన్నరెడ్డి, ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైల్‌లో నుంచి జారిపడి వ్యక్తి మృతి

కాశిబుగ్గ: రైల్‌లో నుంచి ప్రమాదవశాత్తు జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన వరంగల్ – కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య గురువారం జరిగింది. వరంగల్ జీఆర్పీ సీఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కాజీపేట దర్గా గేట్ సమీపంలో గుర్తు తెలియని రైలు నుంచి గుర్తు తెలియని వ్యక్తి జారిపడి మృతి చెందాడని పేర్కొన్నారు. వివరాలకు 94415 57132, 94406 27532 నంబర్లలో లేదా వరంగల్ జీఆర్పీ స్టేషన్‌లో సంప్రదించాలని సీఐ సూచించారు.

గురుకుల విద్యార్థులకు బహుమతుల ప్రదానం



చెక్కులు అందజేస్తున్న ఇన్‌స్పెక్టర్, తదితరులు

మడికొండ: 2020 -2021 విద్యా సంవత్సరంలో నగదు ప్రోత్సాహక బహుమతులు అందుకున్న సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులను రీజనల్ కోఆర్డినేటర్ విద్యారాణి, కళాశాల ప్రిన్సిపాల్ దాసరి ఉమామహేశ్వరి, మడికొండ ఇన్‌స్పెక్టర్ వేణు, తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల మధ్య పోటీతత్వాన్ని పెంపొందించి వారు ఉన్నతంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రోత్సాహక బహుమతులను ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు రూ.50వేలు, ఎన్ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు రూ.40వేలు, ఇతర ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ఎంపికై న విద్యార్థులకు రూ.30వేల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని సర్కారు అందజేస్తోందని వివరించారు. గురుకులం సీహెచ్.నవ్య ఎంబీబీఎస్ (భాస్కర మెడికల్ కళాశాల మొయినాబాద్), వి.అస్మిత బీఏఎంఎస్ (బీఆర్‌కేఆర్ కాలేజ్ ఆఫ్ ఆయుర్వేదిక్ కాలేజీ హైదరాబాద్), కే.రమ్య బీఎస్‌ఈ (అగ్రికల్చర్ యూనివర్సిటీ రాజేంద్రనగర్), జి.నీరజ (ఎన్ఐటీ ఢిల్లీ), కే.యోహాన (ఎన్ఐటీ కాలికట్)లో సీటు సాధించగా వారికి బహుమతులు అందజేసి సన్మానించారు.

శాంతినగర్‌లో సీసీ కెమెరాలు ప్రారంభం



బండా ప్రకాశ్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

ఖిలా వరంగల్: వరంగల్ 33వ డివిజన్ శాంతినగర్ కాలనీలో మహాత్మాగాంధీ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్, కార్పొరేటర్ ముస్కమల్ల అరుణ, బీఆర్‌ఎస్ నాయకుడు ముస్కమల్ల సుధాకర్‌తో కలిసి ఎమ్మెల్సీ డాక్టర్ బండా ప్రకాశ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతోనే కాలనీలకు భద్రత ఏర్పడుతుందని అన్నారు. ప్రతిఒక్కరు వ్యక్తిగతంగా తమ ఇంటి ఎదుట సీసీ కెమెరాలు బిగించుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ బండా ప్రకాశ్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌ను సంఘం ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సై రాజేందర్, కుమార్, సుమన్, శ్రీలత, మహాత్మాగాంధీ పరపతి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పనిలో అంకితభావం చాలా ముఖ్యం



కొమురయ్య దంపతులను సన్మానిస్తున్న రిజిస్ట్రార్

కేయూ క్యాంపస్: పనిలో నిబద్ధత, అంకితభావం చాలా ముఖ్యమని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు అన్నారు. వసతిగృహంలో ఉద్యోగిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఎ.కొమురయ్యను విశ్వవిద్యాలయం కమిటీహాల్‌లో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ వసతిగృహంలో పనిచేయటం అనేది కత్తిమీద సాములాంటిదని తెలిపారు. అనంతరం, కొమురయ్య దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో కేయూ ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, హాస్టళ్ల డైరెక్టర్ డాక్టర్ మంజుల, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపకరణాలతో బోధిస్తేనే గుణాత్మక విద్య



కమలాపూర్: ఉపకరణాలతో బోధిస్తే గుణాత్మక విద్య అందుతుందని తొలిమెట్టు కార్యక్రమ జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి (ఏఎంఓ) శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని గూడూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన సందర్శించి బోధనా తీరును ప్రత్యక్షంగా పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. విద్యార్థుల్లో సామర్థ్యాలను వెలికితీయడంలో ఉపకరణాలు ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం శివప్రసాద్, హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీదేవి, విజయ పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 | 9505507575
9010299096 | 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాకేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274 (వరంగల్)
జి. రవియాదవ్ (ACO) : 9032782191 (హన్మకొండ)